నమస్తే తెలంగాణ

# తాండూర్‌లో ప్రధాన పార్టీలు సాధించిన ఓట్లు..

తాండూర్, డిసెంబర్ 4 : అసెంబ్లీ ఓట్ల లెక్కింపు ఆదివారం పూర్తి కాగా, బెల్లంపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్ గెలుపొందారు. తాండూర్ మండలంలోని మొత్తం 37 పోలింగ్ కేంద్రాల్లో 26,739 మంది ఓటర్లుండగా, 20,907 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నా. మండలంలో మొత్తం 78.18 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా పోలింగ్ కేంద్రాల వారీగా ప్రధాన పార్టీలు సాధించిన ఓట్ల వివరాలు..

| పోలింగ్ కేంద్రం | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | బీజేపీ |
|---|---|---|---|
| 111(బోయపల్లి) | 400 | 160 | 20 |
| 112(బోయపల్లి) | 326 | 145 | 17 |
| 113(చౌటపల్లి) | 363 | 151 | 10 |
| 114(ద్వారకాపూర్) | 202 | 145 | 6 |
| 115(చంద్రపల్లి) | 222 | 144 | 10 |
| 116(కాసిపేట) | 371 | 214 | 15 |
| 117(కాసిపేట) | 312 | 195 | 11 |
| 118(తంగళ్లపల్లి) | 501 | 187 | 27 |
| 119(తంగళ్లపల్లి) | 452 | 140 | 20 |
| 120(తంగళ్లపల్లి) | 389 | 151 | 9 |
| 121(తాండూర్) | 354 | 129 | 13 |
| 122(తాండూర్) | 337 | 151 | 25 |
| 123(తాండూర్) | 350 | 296 | 21 |
| 124(తాండూర్) | 373 | 261 | 21 |
| 125(తాండూర్) | 362 | 209 | 17 |
| 126(తాండూర్) | 374 | 271 | 34 |
| 127(తాండూర్) | 497 | 305 | 19 |
| 128(తాండూర్) | 329 | 135 | 11 |
| 129(తాండూర్) | 304 | 131 | 10 |
| 130(గోపాల్‌నగర్) | 236 | 91 | 4 |
| 131(మాదారం) | 495 | 188 | 16 |
| 132(మాదారం) | 357 | 172 | 13 |
| 133(మాదారం) | 296 | 111 | 13 |
| 134(బెజ్జాల) | 135 | 119 | 3 |
| 135(నర్సాపూర్) | 239 | 80 | 4 |
| 136(కొత్తపల్లి) | 351 | 173 | 23 |
| 137(కొత్తపల్లి) | 263 | 229 | 24 |
| 138(రేపల్లెవాడ) | 380 | 171 | 18 |
| 139(రేచిని, బారెపల్లి, గజ్జలపల్లి) | 362 | 143 | 7 |
| 140(రేచిని) | 366 | 120 | 10 |
| 141(రేచిని) | 436 | 171 | 18 |
| 142(రేచిని) | 294 | 99 | 8 |
| 143(అన్నారం) | 162 | 53 | 3 |
| 144(గంపలపల్లి) | 188 | 77 | 9 |
| 145(అచ్చలాపూర్) | 397 | 275 | 44 |
| 146(అచ్చలాపూర్) | 478 | 277 | 26 |
| 147(అచ్చలాపూర్) | 310 | 206 | 13 |

# సర్కారు బడి.. సరికొత్త ఒరవడి..

- కార్పొరేట్‌కు ధీటుగా పాఠశాల
- 'మన ఊరు-మన బడి'తో మారిన దీపక్‌నగర్ స్కూల్ రూపురేఖలు
- ఆహ్లాదం పంచుతున్న ఆవరణ
- నూతన బెంచీలపై విద్యార్థుల చదువులు


పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు

మందమర్రి, డిసెంబర్ 4 : ఉమ్మడి పాలనలో ప్రభుత్వ బడి అంటే పాతబడ్డ భవనాలు.., కళతప్పిన తరగతి గదులు.., బ్లాక్‌బోర్డులు, మూత్రశాలలు, బెంచీలు, మరుగుదొడ్ల లేని దుస్థితిలో కళాహీనంగా కనిపించేవి. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించేందుకు సైతం తల్లిదండ్రులు వెనుకాడే వారు. తప్పని పరిస్థితి అయితే తప్ప సర్కారు పాఠశాలల వైపు మొగ్గు చూపేవారు కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ పాలనలో సర్కారు బడుల రూపురేఖలు మారాయి. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్.. 'మన ఊరు-మన బడి', 'మన బస్తి-మన బడి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని దీపక్‌నగర్ ప్రాథమిక పాఠశాల 'మన బస్తీ-మన బడి'తో కత్తందాలను సంతరించుకున్నది. మోడల్ పాఠశాలగా ఎంపిక చేసి, రూ.26.19 నిధులు మంజూరు చేశారు. గతంలో మూతబడి తిరిగి 2015లో పున:ప్రారంభమైన ఈ పాఠశాల భవనం కూలిపోయో స్థితికి చేరుకున్నది. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు, గడ్డి పెరిగి భయానక వాతావరణంలో చదువులు సాగించారు. 'మన బస్తీ-మన బడి'లో పాఠశాల భవనం, తరగతి గదులకు మరమ్మతులు చేశారు. పాఠశాల ఆవరణలో నూతన హంగులతో వంటగది, మరుగుదొడ్లు, మూత్రశాలలను నిర్మించారు. పాఠశాల ముఖ్య ద్వారం, నూతన గేటు, అధునాతన బ్లాక్ బోర్డులు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, విద్యార్థులు కూర్చునేందుకు కార్పొరేట్‌కు ధీటుగా అధునాతన బెంచీలను ఏర్పాటు చేశారు. గతంలో పాఠశాలకు కనీసం గేటు కూడా లేక రాత్రి సమయంలో పశువులు సంచరించడంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తేవని ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలిపారు. పాఠశాల ఆవరణలో ఆహ్లాదాన్ని పంచేందుకు ప్రత్యేకంగా కుండీల్లో మొక్కలు నాటడంతో పాటు ఖాళీ ప్రదేశంలో పూలు, పండ్ల మొక్కలను పెంచుతున్నారు. నూతన హంగులు సంతరించుకున్న పాఠశాలను గడచిన జూన్‌లో అప్పటి ప్రభుత్వ విప్, తాజా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రారంభించారు. పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పించడంతో విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు గైర్హాజర్ శాతం తగ్గిందని ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల ఆవరణలో పూలు, పండ్ల రకాల మొక్కలను పెంచడంతో పాటు అధునాతన పద్ధతిలో వాష్ ఏరియా నిర్మాణం, నూతన రంగులు వేయడంతో చూపరులను ఆకట్టుకుంటున్నది. ఈ ప్రాంతానికి వచ్చిన కొత్త వ్యక్తులు ఇది సర్కారు బడేనా అంటూ ఆశ్చర్యపోతున్నారు.


దీపక్‌నగర్ ప్రాథమిక పాఠశాల


కొత్తగా నిర్మించిన వంటగది


అధునాతన మరుగుదొడ్లు

# ముమ్మరంగా పోలీసు తనిఖీలు


వేమనపల్లి ప్రాణహిత వద్ద ప్రయాణికుల వివరాలు తెలుసుకుంటున్న సీఐ విద్యాసాగర్, ఎస్ఐ సుబ్బారావు

వేమనపల్లి, డిసెంబర్ 4 : మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు మండలంలోని ప్రాణహిత తీరం వెంట సోమవారం చెన్నూర సీఐ విద్యాసాగర్, నీల్వాయి ఎస్ఐ సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. వేమనపల్లి పుష్కరఘాట్ వద్ద ఫెర్రీ పాయింట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహారాష్ట్రలో మావోయిస్టుల ప్రాబల్యం ఉండడంతో ప్రాణహిత దాటి మండలంలోకి రాకుండా ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నామన్నారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చి, అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సంఘ విద్రోహ శక్తులకు సహకరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం నదిలో నుంచి పడవల్లో రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికుల వివరాలు తెలుసుకొని, వారి బ్యాగులను తనిఖీ చేశారు. పడవల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని పడవలు నడిపే వారికి సూచించారు. సీఆర్‌పీఎఫ్ బలగాలు, పోలీసులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన


రేపల్లెవాడ అంగన్‌వాడీ సెంటర్‌లో అన్నప్రాసన కార్యక్రమం

తాండూర్, డిసెంబర్ 4 : సామాజిక వేడుకల్లో భాగంగా మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధి రేపల్లెవాడ మినీ అంగన్‌వాడీ సెంటర్‌లో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్ అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్‌వైజర్ మమత చిన్నారులకు అన్నప్రాసన చేయించి, పలు సూచనలు చేశారు. 6 నెలలు నిండిన పిల్లలకు బియ్యం, పప్పు ధాన్యాల మిశ్రమం, కిచిడి మెత్తగా పాక్షిక గణ పదార్థంగా చేసి అదనపు పోషకాహారం అందించాలని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శ్యామల, ఆయా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# బుగ్గ దేవాలయంలో అన్నదానం

బెల్లంపల్లి రూరల్, డిసెంబర్ 4 : బెల్లంపల్లి మండలం బుగ్గ రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం కన్నాల గ్రామానికి చెందిన బియ్యాల శంకర్, సుగుణ దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ప్రతీ సోమవారం దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మాసాడి శ్రీదేవి శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో భిక్ష


భిక్ష చేస్తున్న అయ్యప్ప దీక్షాపరులు

మందమర్రి, డిసెంబర్ 4 : నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా మందమర్రి పట్టణంలోని శ్రీహరిహర దేవాలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణానికి చెందిన దుమ్మని పోశం, దుమ్మని సావిత్రి, తుమ్మని రాకేశ్ సరుకులను అందించారు. కాగా, ఆలయ ఆవరణలోని అన్నదాన సత్రంలో అన్నదానం చేశారు. అంతకుముందు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి సదానందం, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.